


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

శుక్రవారం 26 - సెప్టెంబర్ - 2025
ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు

# రాయలసీమ




| | |
|---|---|
| కర్నూలు | అనంతపురం |
| చిత్తూరు | కడప |

## చిత్తూరులో యూనివర్శిటీ ఏర్పాటయ్యేనా?

**చిత్తూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** చిత్తూరులో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ బుధవారం అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వర్శిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జిల్లాల విభజన తర్వాత ప్రముఖ యూనివర్శిటీలు, విద్యాసంస్థలు కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో చేరిపోగా చిత్తూరు జిల్లాకు చెప్పుకోదగ్గ విద్యాసంస్థ ఏదీ లేదు. అప్పటి నుంచి చిత్తూరు వాసులు జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ మొదలు పెట్టారు. ఎన్నికల సమయంలో పెద్దఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ చిత్తూరులో యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఎమ్మెల్యే జగన్మోహన్ గతేడాది నవంబరులో సీఎం చంద్రబాబును కలిసి యూనివర్శిటీ ఏర్పాటు చేయమని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఉన్నత విద్యా శాఖ అధికారులను కలిసి ప్రాసెస్ గురించి తెలుసుకున్నారు. ఈ క్రమంలో చిత్తూరులోని పీవీకేఎన్ కాలేజీలో యూనివర్శిటీ ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని అవగాహనకు వచ్చారు. దీంతో సుమారు రూ.30 లక్షల సొంత నిధులతో పీవీకేఎన్‌లో మౌలిక వసతులు కల్పించి న్యాక్ గ్రేడ్ వచ్చేలా చేశారు. వర్శిటీ ఏర్పాటుకు ఈ గ్రేడ్‌ను కూడా ప్రామాణికంగా తీసుకుంటారు. తాజాగా బుధవారం అసెంబ్లీలో వర్శిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## శ్రీవారి భక్తులకు అత్యాధునిక వసతి గృహం

**- ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు**



**తిరుమల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం తిరుమలలో మరో అత్యాధునిక వసతి గృహం అందుబాటులోకి వచ్చింది. భక్తుల సౌలభ్యం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం రూ.102 కోట్లు వెచ్చించి వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ%-%5)ను నిర్మించింది. ఈ వసతి సముదాయాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అధికారులు పాల్గొన్నారు.

**ఒకేసారి 4 వేల మందికి వసతి**

వేంకటాద్రి వసతి సముదాయంలో ఒకేసారి 4 వేల మందికి వసతి సౌకర్యం కల్పించవచ్చు. ఇందులో 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, ఒకేసారి 1400 మంది భోజనం చేసేందుకు వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. భక్తులకు 24 గంటలూ వేడి నీటి సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఒకేసారి 80 మంది తలనీలాలు సమర్పించేందుకు అనువుగా ప్రాంగణంలో కల్యాణకట్టను ఏర్పాటు చేశారు. భక్తులకు వీలుగా ఈభవనం ఉంటుంది.

## వైసీపీలో చేరిన టీడీపీ, బీజేపీ నేతలు



**కర్నూల్ , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** కర్నూలు జిల్లాలో కూటమికి షాక్ తగిలింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ఎమ్మిగనూరుకు చెందిన బీజేపీ, టీడీపీ నేతలు మురహరిరెడ్డి, కిరణ్ కుమార్, మధుతో పాటు మల్లిఖార్జున్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరినీ జగన్మోహ్నా రెడ్డి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆధ్వర్యంలో వారంతా వైసీపీలో చేరారు. గత ఐదేళ్లలో జగన్ చేసిన మంచి పనులు తమకు నచ్చాయని, ప్రస్తుత ప్రభుత్వం కార్యకర్తలను పట్టించుకోకపోవడమే కాకుండా ప్రజలకు తగ్గట్టు పనిచేయడంలేదని ఆరోపించారు. అందువల్లనే వైసీపీలో చేరుతున్నట్లు మురహరిరెడ్డి, కిరణ్ పేర్కొన్నారు.

## రాయచోటిలో కుండపోత..

**రాయచోటి , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** భారీ వర్షాలు రాయచోటిని వణికించింది. భారీ వర్షంతో నగరం జలమయమైంది. పట్టణంలోని అన్ని కాలనీలు వరద నీటిలో మునిగిపోయాయి. ప్రధాన రహదారులన్నీ కాలువలు తలపించాయి.

## సిఐ శంకరయ్యను జగన్ ప్రలోభాలకు గురిచేసారు



**- వచ్చే ఎన్నికల్లో ఎంపీ లేదా ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని ఆశచూపించారు**
**- సాక్షులను ప్రలోభపెట్టేలా శంకరయ్య ప్రవర్తిస్తున్నారు**
**- సీఎం కు లీగల్ నోటీస్ ఇవ్వడం ఆషామాషీ వ్యవహారంకాదు**
**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**అమరావతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** మాజీసీఎం వైఎస్ జగన్మహన్ రెడ్డి ఎలా ఆడమంటే సిఐ శంకరయ్య అలా డ్రామాలాడుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ ఆడిస్తున్న నాటకంలో సీఐ శంకరయ్య తన పాత్ర తూచాతప్పకుండా పోషిస్తున్నాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ లేదా ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని జగన్ శంకరయ్యను ప్రలోభాలకు గురిచేయబట్టే సీఎం చంద్రబాబుకు ఆయన లీగల్ నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. సీఎంమ లీగల్ నోటీసులివ్వడం అంత ఆషామాషీ వ్యవహారంకాదని దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని రాంగోపాల్ రెడ్డి తెలిపారు. సిఐ శంకరయ్య తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని భూమిరెడ్డి హెచ్చరించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యరోజు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య కేసును తారుమారు చేసేందుకు కుట్రపన్ని కొత్తనాటకానికి తెరలేపారన్నారు. అక్కడున్న నిందితులు సాక్ష్యాలను చెరిపేస్తుంటే వారికి సహకరించారని రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. సీఎంకు ఆయన నోటీసులు పంపడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. హైకోర్టును ప్రభావితం చేస్తూ నిందితులకు ప్రయోజనం చేకూర్చేలా కొత్త డ్రామాకు శంకరయ్య తెరలేపారని విమర్శించారు. నాడు ఆర్థికంగా లబ్ధి పొందడటంతో పాటు అన్ని సెటిల్‌మెంట్లు జరిగాకే వివేకా హత్య కేసు నిందితులకు ఆయన అనుకూలంగా మారారని ఆరోపించారు.









# శ్రీవారిదర్శనానికి వచ్చి హత్యకు గురైన మాస్టారు




**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** శ్రీవారి దర్శనార్థం వచ్చిన వ్యక్తి హత్యకు గురైన ఘటన తిరుపతిలో వెలుగుచూసింది. రైల్వే సీఐ ఆశీర్వాదం వివరాల మేరకు, 'తిరుపతి రిలయన్స్ మార్ట్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ట్రాక్ పక్కన పురుషుడి మృతదేహం పడి ఉండటంతో వెంటనే వెళ్లి పరిశీలించాం. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం అరగొండ గ్రామానికి చెందిన తమన్నగారి సతీష్ కుమార్ (32)గా వెల్లడైంది. పీఈటీగా పనిచేస్తున్నట్లు ఆధారాలు లభించాయి. మెడ, గొంతుపై బాటిల్‌తో దాడి చేయడంతో చనిపోయినట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. వివాహితుడైన సతీష్‌కుమార్ ఈ నెల 22న తిరుమలకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. మంగళవారం తిరుపతికి చేరుకోగా ఆయన ఎక్కడెక్కడ తిరిగారు.. ఎవరు వెంట ఉన్నారో సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు. బుధవారం ఉదయం హత్యకు గురైనట్లు తెలుస్తోంద'ని సీఐ వెల్లడించారు.

# చీపురుపట్టిన కలెక్టర్



**కర్నూలు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** కర్నూలులో గురువారం నిర్వహించిన 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పాల్గొన్నారు. తుంగభద్ర నది సమీపంలోని సంకల్ భాగ్ వద్ద చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు.

# ఆనందంగా అమరావతికి



**తిరుమల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఉమ్మడి జిల్లా నుంచి డీఎస్సీకి ఎంపికైన.. భావి ఉపాధ్యాయులు బుధవారం అమరావతికి పయనమయ్యారు. నియామక పత్రాలు అందుకునేందుకు వీరంతా ఉత్సాహంగా కదలివెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులందరికీ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈనెల 18నే ఈ కార్యక్రమం జరగాల్సి ఉన్నా, భారీ వర్షాల వల్ల 25వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం నియామక పత్రాలు అందుకోవడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 1532 మందికి గాను 1484 మంది, వారి సహాయకులు మరో 1484 మంది 80 బస్సుల్లో బుధవారం ఉదయం బయలుదేరి వెళ్లారు. అనారోగ్యం, ఇతర కారణాలవల్ల 48 మంది వెళ్లలేకపోయారు. వీరందరికీ 380 మంది రూట్ ఆఫీసర్లు మార్గదర్శకలుగా వ్యవహరిస్తారని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. అభ్యర్థులకు రవాణా, వసతి ప్రభుత్వమే కల్పించిందన్నారు. ఉదయం 5 నుంచే రిజస్ట్రేషన్ ఉమ్మడి జిల్లా నుంచి డీఎస్సీకి ఎంపికైన.. భావి ఉపాధ్యాయులు బుధవారం అమరావతికి పయనమయ్యారు. నియామక పత్రాలు అందుకునేందుకు వీరంతా ఉత్సాహంగా కదలివెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులందరికీ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈనెల 18నే ఈ కార్యక్రమం జరగాల్సి ఉన్నా, భారీ వర్షాల వల్ల 25వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం నియామక పత్రాలు అందుకోవడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 1532 మందికి గాను 1484 మంది, వారి సహాయకులు మరో 1484 మంది 80 బస్సుల్లో బుధవారం ఉదయం బయలుదేరి వెళ్లారు. అనారోగ్యం, ఇతర కారణాలవల్ల 48 మంది వెళ్లలేకపోయారు. వీరందరికీ 380 మంది రూట్ ఆఫీసర్లు మార్గదర్శకలుగా వ్యవహరిస్తారని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. అభ్యర్థులకు రవాణా, వసతి ప్రభుత్వమే కల్పించిందన్నారు.

**ఉదయం 5 నుంచే రిజస్ట్రేషన్**

ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులు వేకువజామున 4 గంటలనుంచే తిరుపతి– రేణిగుంట మార్గంలోని చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకోవడం మొదలు పెట్టారు. దీంతో ఉదయం 5 గంటలకే రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. 9.30 గంటలకంతా వీరి రిజిస్ట్రేషన్ పూర్తయింది. అల్పాహారం తీసుకున్నాక 10 గంటలకు అమరావతికి బస్సులు బయలుదేరాయి. అభ్యర్థులు, సహాయకులే కాకుండా వీడ్కోలు పలికేందుకు ఇతర కుటుంబ సభ్యులుకూడా ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకోవడంతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది.

# వెల్డర్ ను రానివ్వలేదని వర్కర్ పై కేసు



**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నగరంలోని కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న ఆర్ ఎం హెచ్ హై స్కూల్ వాటర్ ట్యాంక్ లో పైప్ లైన్ వెల్డింగ్ పనులు రాత్రంతా మేలుకొని తెల్లార్లు పనులు చేయించిన వర్కర్ పైనే కేసులు పెట్టించిన ఘనత అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్ లో చోటు చేసుకుంది గతంలో ఫిట్టర్ గౌరీ శంకర్ కమలానగర్లోని డ్రెస్ సర్కిల్ సమీపంలో కొళాయి మరమ్మతులు చేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి చావు అంచుకు వెళ్లి మూడు నెలలు చికిత్స పొంది బతికి బయటపడ్డాడు. వర్కర్ కం ఫిట్టర్ గా పనిచేసే గౌరీ శంకర్ ఆర్ఎంహెచ్ వాటర్ ట్యాంకులో సోమవారం రాత్రంతా మేలుకొని పగిలిన పైపులైను వెల్డింగ్ చేస్తూ మంగళవారం తెల్లారి వరకు పని చేశారు దాదాపు పనిలో ముప్పావు వంతు వెల్డింగ్ పనులు జరిగాయి కేవలం పావు వంతు పనులు మాత్రమే మిగిలాయి అయితే వెల్డర్ మంగళవారం పనికి రాకుండా ఉరవకొండలో పైప్ లైన్ మరమ్మతుకు వెళ్లడంతో పని నిలిచిపోయింది మంగళవారం సాయంకాలం సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ తో కలిసి ఆర్ఎంహెచ్ వాటర్ ట్యాంక్ లీకేజీ పనులను పరిశీలించారు అయితే అర్ధాంతరంగా పనులు నిలిచి ఉండటం గమనించి కారణమేమిటని ఆరా తీశారు వెల్డర్ రాని కారణంగా పనులు నిలిచిపోయాయని టాప్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా అధికారులకు వివరించారు పనులు నిలిపేసి వెళ్లిన వెల్డర్ రాకుంటే మరో వెల్డర్ను పిలిచి పనులు చేయించాలి కానీ నీటి సరఫరాకు ఇబ్బంది కలిగే లా వ్యవహరించటం తగదని హెచ్చరించారు దీనితో ట్యాప్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా మరో వెల్డర్ను మాట్లాడి పనులు చేయించేందుకు పిల్చుకురాగా అంతకుముందు పనులు చేసిన వెల్డర్ విషయం తెలుసుకొని మాట్లాడినట్టు తెలిసింది రెగ్యులర్గా పనులు చేయించుకుంటూ ఆలస్యంగా బిల్లులు ఇస్తూ ఉన్న సర్దుకుపోతున్నామని అలాంటిది కొంత పని మాత్రమే మిగిలి ఉండగా మరో వెల్డర్ను పిలిపించి పనులు చేయించటం సరికాదని ప్రశ్నించినట్లు తెలిసింది దీనితో పనులు చేయడానికి వచ్చిన మరో వెల్డర్ ఆ పనులు చేయకుండానే వెనుదిరిగినట్లు తెలిసింది అయితే టాప్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా పిలిపించిన వెల్డర్ తో పనులు జరగనీయకుండా వర్కర్ కం ఫిట్టర్ అయిన గౌరీ శంకర్ అడ్డుకున్నాడని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో సూపర్డెంట్ ఇంజనీర్ ఆదేశాలు మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు అయితే కేవలం వర్కర్ కు భయం ఉండాలని మాత్రమే ఫిర్యాదు చేశామని కేసు మాత్రం నమోదు కాలేదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ ప్రజాశక్తికి వివరణ ఇచ్చారు కానీ వీధి నిర్వహణలో ప్రాణాపాయ స్థితి ఎదుర్కొని అంకితభావంతో పనిచేసే కార్మికుల పట్ల సహఅదయంతో సహకరించాల్సింది పోయి కేసులు పెట్టేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటం టాప్ ఇన్స్పెక్టర్కు తగదని సిఐటియు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు వర్కర్ కం ఫిట్టర్ గౌరీ శంకర్ పై కేసు నమోదు చేశారన్న సమాచారం తెలియటంతో సిఐటియు కార్మిక సంఘం నేతలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేశారు ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ సోమవారం ఉదయం నుంచి రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంకులో పైపులైన్ మరమ్మతు పనులు ప్రారంభమై రాత్రంతా కొనసాగాయి అన్నారు వెల్డర్ జిలాన్ తెల్లారి జామున మూడు గంటల వరకు వెల్డింగ్ పనులు చేశారు అయితే వెడ్డింగ్ పనులు పూర్తయిన తర్వాత మిగతా పావుభాగం పని వెల్డింగ్ చేస్తానని ఆయన వెళ్లపోయారు . మంగళవారం సాయంకాలం సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్లు మరమ్మ పనులు పరిశీలించాటానికి వెళ్లారు ఎమర్జెన్సీ పైప్ లైన్ పనులు పూర్తి చేయకుండా అర్ధాంతరంగా ఎందుకు నిలబెట్టారు అని ఆయన ప్రశ్నించగా టాప్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా వెల్డర్ అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వెళ్లారని తెలిపారు దీంతో వెల్డర్ రాకుంటే మరో వెల్డర్ ను పిలిపించి పనులు చేయించాలి గాని ఇలా నిలబెట్టేస్తే ఎలాగా నీటి సరఫరాకు ఇబ్బంది కలగదా అని అని ప్రశ్నించడంతో టాపిన్స్పెక్టర్ మహబూబ్ బాషా పనులు నిలబెట్టి వెళ్లిన వెల్డర్ జిల్లాను చెప్పకుండా మరో వెల్డర్ను పిల్చుకువచ్చి పనులు చేయించడానికి సిద్ధమయ్యారు విషయం తెలిసి వెల్డర్ జిలాన్ పదేండ్లుగా డ్యామ్ లో పనులతో పాటు నగరంలో పైపులైన్ లీకేజీ పనులు చేస్తున్నానని బెడ్డింగ్ వేసిన తర్వాత చేస్తాం అన్న కానీ తనకు చెప్పకుండానే మరో వెళ్ళను మాట్లాడటం సరి కాదని ప్రశ్నించినట్లు తెలిసింది అదే సమయంలో ఫిట్టర్ గౌరీ శంకర్ జిలాన్ తండ్రితో ఫోన్ చేసి మాట్లాడటం సాకుగా చూపి టాప్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా వాడివల్లే పనుల్లో నిలిచిపోయాయని ఉన్నతాధికారులకు వివరించటంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారని చేశారని కార్మిక సంఘ నేతలు తెలిపారు వాస్తవంగా మంగళవారం రాత్రి కూడేరు వద్ద పైప్ లైన్ లీకేజీ ఏర్పడటంతో ఫిట్ వర్కర్ కం ఫిట్టర్ గౌరీశంకర్ వెల్డర్ జిలాన్ వెళ్లి చూసి వచ్చి అధికారులకు దఅష్టికి తీసుకెళ్లారు ఇలా అంకితభావంతో పనిచేసే వర్కర్ కం ఫిట్టర్ పై టాప్ ఇన్స్పెక్టర్ ఉన్నతాధికారులకు లేనిపోనివి వర్కర్లపై చాడీలు చెప్పటం సరికాదని వారు స్పష్టం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితిని తెలుసుకొని వర్కర్ల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు సూపరిండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ కలిసి మాట్లాడుకోవాలని పోలీసు అధికారులు సూచించినట్లు కార్మిక సంఘం నేతలు తెలిపారు.

# నంద్యాలలో ఓజి ఫీవర్ ,అంబరానంటిన సంబరాలు




**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నంద్యాల పట్టణంలోని సంగీత్ థియేటర్ దగ్గర పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన "ఓ జి ఫీవర్" చిత్రం విడుదల సందర్భంగా మెగా ఫ్యాన్స్, పవణ్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బుధవారం సందడి చేసారు . ఓ జి ఫీవర్ చిత్రం 50 అడుగుల పవన్ కళ్యాణ్ భారీ కటౌట్ ను మెగా ఫ్యాన్స్ ఏర్పాటు చేసి బాణా సంచా డీజే లతో అంబరాన్నంటిన సంబరాలతో సందడి చేసారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్,జనసేన పార్టీ నాయకులు పిడతల సుధాకర్ పబ్బతి రవి ,సాయి , సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొని భారీ ఎత్తున సంబరాలు ముందస్తుగా విజయోత్సవ అభినందనలు తెలియజేశారు.ఆల్ ది బెస్ట్ ఓ జి అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ ఘణ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల పూజా మహోత్సవాలు





**నంద్యాల , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నంద్యాల పట్టణంలోని తెలుగుపేట లో వెలసిన శ్రీ ఘణ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో విజయ దశమి పండుగ సందర్భంగా దసరా శరన్నవరాత్రుల పూజా మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ దసరా శరన్నవరాత్రుల పూజా మహోత్సవం మూడవ రోజు పురస్కరించుకొని శ్రీ మద్దిలేటి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలోని శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారు గా భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుల, పూజా దాతల సహకారంతో శ్రీ మద్దిలేటి లక్ష్మీ నృసింహ స్వామి, లక్ష్మీదేవి అమ్మవార్లకు కలశ పూజ,పంచామృత అభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అదేవిదంగా శ్రీ లక్ష్మీ దేవీ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నంద్యాలలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :**స్థానిక ఎన్జిఓఎస్ కాలనీ అంజన నగర్ లో యూత్ సభ్యులు నాగేంద్ర ఏర్పాటుచేసిన అమ్మవారిని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈరోజు దర్శించుకోని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అన్నపూర్ణాదేవిగా అమ్మవారిని భక్తులు అలంకరించడం జరిగిందని. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని నంద్యాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉ ండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు.

# తిరుమలనేశుని దివ్యోత్సవం

**తిరుమల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** తిరుమల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజైన బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి పెద్దశేష వాహనంలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఏడు తలల స్వర్ణశేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడి అలంకారంలో మాడవీధుల్లో ఊరేగారు.రాత్రి 9 నుంచి 11 గంటల మధ్య మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, కళాబృందాల ప్రదర్శనలు, గోవింద నామస్మరణల నడుమ పెద్దశేష వాహనంపై శ్రీనివాసుడు దర్శనమిచ్చాడు. అంతకుముందు పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్ దంపతులు, అలాగే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ వాహన మండపంలో ఉత్సవర్లను దర్శించుకున్నారు.అర్చకులు వారికి హారతి ఇచ్చి శఠగోపంతో ఆశీర్వదించారు. వాహన సేవలో మాడవీధులు సాంస్కృతిక కార్యక్రమాలతో మార్మోగాయి. కోలాటాలు, డప్పువాయిద్యాలు, చెక్కభజన బృందాల నడుమ వివిధ దేవతామూర్తుల అలంకరణలతో కళాకారులు పాల్గొన్నారు.తొలిరోజు వాహనసేవలో భక్తుల రద్దీ తక్కువగానే కనిపించింది. ఆగమోక్తంగా ధ్వజారోహణం శ్రీవారి ఆలయంలో బుధవారం సాయంత్రం 5.43 - 6.15 గంటల మధ్య మీనలగ్నంలో జరిగిన ధ్వజారోహణ ఘట్టంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సమక్షంలో వేదగానాలు, మంగళవాయిద్యాల మధ్య అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ ధ్వజపటాన్ని ఎగురవేసి సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

**అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవం ప్రారంభం**

కొడితాడు ఆసరాతో గరుడపతాకం ధ్వజస్తంభం పైకెగసింది. నింగిలో రెపరెపలాడుతూ సకల దేవతా గణానికి స్వాగతం పలికింది. భక్తజనం జయజయనాదాల నడుమ బ్రహ్మోత్సవాల సంబరం ఆరంభం అయింది. తిరుమల కొండంతా దీపకాంతులతో కళకళలాడుతుండగా సీఎం చంద్రబాబు నెత్తిన పట్టు వస్త్రాలు పెట్టుకుని ఊరేగింపుగా కుటుంబంతో కలిసి ఆలయానికి వెళ్లి రాష్ట్రప్రభుత్వం తరపున శ్రీనివాసుడికి సమర్పించారు. ఉ పరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి రాత్రి పెద్దశేషవాహన సేవలో పాల్గొన్నారు. సాంస్కృతిక దళాల ఆటపాటల నడుమ సాగిన వాహనోత్సవం భక్తకోటికి కనువిందు చేసింది. చిన్నప్పటి నుంచీ శ్రీవారిని చూస్తూ పెరిగా. ఏ కష్టం వచ్చినా ఆయనపైనే భారం వేస్తా. బ్రహ్మోత్సవాల్లో 14 సార్లు పట్టువస్త్రాలు సమర్పించే అవకాశాన్ని వేంకటేశ్వరస్వామి నాకు ఇచ్చారు. ఇది ఎవరికీ దక్కని అవకాశం. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, దేశంలోని అన్ని రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు ఉండాలి. స్వామివారికి అతిపెద్ద సంపద శ్రీవారి సేవకులే. తిరుమల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజైన బుధవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఏడు తలల స్వర్ణశేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడి అలంకారంలో మాడవీధుల్లో ఊరేగారు.రాత్రి 9 నుంచి 11 గంటల మధ్య మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, కళాబృందాల ప్రదర్శనలు, గోవింద నామస్మరణల నడుమ పెద్దశేష వాహనంపై శ్రీనివాసుడు దర్శనమిచ్చాడు.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ





**మడకశిర, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోనిరోళ్ళ మండలం సోమగట్ట గ్రామం చంద్రప్ప మనుమరాలు నామకరణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సిద్ధప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని సిద్దప్ప ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,మండల కన్వీనర్లు ఈరన్న, తిప్పేస్వామి, ఉగ్రే గౌడ్, జయప్ప, రమేష్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, సిద్ధ లింగప్ప, పుట్ట కామప్ప,భరత్, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా ను మర్యాద పూర్వకంగా కలిసిన దేవస్థానం చైర్మన్



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** విజయవాడ నగరంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఎమ్మెల్యే చాంబర్ లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. చైర్మన్ రమేష్ నాయుడు,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి ఎమ్మెల్యేగా సహకరించాలని కోరారు.వెంటనే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మీ వంతు కృషికి తనవంతు తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు.

# శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :**నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ మరియు ఆర్ఎంఓ కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల వెంకట్ శానిటేషన్ వర్కర్స్ యునియన్ జిల్లా నాయకుడు ప్రసాద్ లు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్ లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ లు సక్రమంగా చెల్లించాలని లేని పక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫాతిమాబీ, చెన్నమ్మ, మహేష్, గురుస్వామి, నాగలక్ష్మి తదితర శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# పైపులైనకు మరమ్మతులు చేయండి

**కొత్తచెరువు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :**మండల పరిధిలోని తిరుమలదేవరపల్లిలో తాగునీటి పైపులైన పగిలిపోయి నీరు వృథా గా రోడ్డుపై పారుతోంది. దాదాపు 20 రోజుల క్రితం ఈ పైపులైన పగిలిపోయిందని గ్రామస్థులు తెలిపారు. దీంతో నీరు ట్యాంకుకు వెళ్లడంలేదని, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాని వాపో యారు. నీరంతా రోడ్డుపై నిలబడుతూ మడుగును తలపిస్తోందని అంటున్నారు. దీంతో దోమలు అధికమై గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయని తెలిపారు. తాగునీటి పైపులైనకు మరమ్మ తులు చేయాలని పంచాయతీ కార్యదర్శికి, సర్పంచకు తెలిపిపా వారు పట్టించుకోలేద న్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి గ్రామంలో పగిలిపోయిన తాగునీటి పైపులైనకు మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఆసుపత్రిలో జన్మించిన శిశువులకు వెంటనే జనన సర్టిఫికెట్లు జారీ చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** అన్ని ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకి వెంటనే జనన ధ్రువపత్రం (డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్) జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ – ఎయిడ్స్ నియంత్రణ నివారణా విభాగం మరియు జనన ,మరణ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఇకపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో శిశువు జననం జరిగిన వెంటనే ఆసుపత్రి ద్వారానే రిజిస్ట్రేషన్ పూర్తవ్వాలని, తల్లిదండ్రులు ధ్రువపత్రం కోసం తిరగాల్సిన అవసరం లేకుండా వెంటనే జనన సర్టిఫికెట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం ద్వారా ప్రతి శిశువు పుట్టిన రోజునే అధికారిక రికార్డుల్లో నమోదు కావడంతో భవిష్యత్తులో చదువు, ఆధార్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ వంటి అవసరాల కోసం ఎటువంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రతి ఆసుపత్రి వార్డులో జనన%–%మరణ నమోదు సిబ్బందిని ఉంచి, జననం జరిగిన వెంటనే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల నుండి అవసరమైన సమాచారం సేకరించి, డిజిటల్ రికార్డుల ఆధారంగా తక్షణమే సర్టిఫికెట్ జారీ చేయాలని ఆమె ఆదేశించారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన జననాలకు సంబంధించి శిశువు పేరును అదే రిజిస్ట్రేషన్ నంబర్‌కు 15 సంవత్సరాల లోపు ఎప్పుడైనా నమోదు చేసుకోవచ్చని.. అయితే, ఒక సంవత్సరం లోపల నమోదు చేస్తే ఉచితంగా నమోదు చేయబడుతుందన్నారు. ఒక సంవత్సరం దాటిన తరువాత ప్రభుత్వం నిర్దేశించిన రుసుము చెల్లించి మాత్రమే నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డూప్లికేట్ జననాలు నమోదవకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. సంవత్సరం తరువాత జరిగే జననాలు, మరణాలు ఆర్డీఓ అనుమతితో మాత్రమే నమోదు చేయాలన్నారు. అనుమతి లేకుండా పంచాయతీ సెక్రటరీలు నమోదు చేస్తే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగిన జననాలు, మరణాలు ప్రభుత్వము నిర్దేశించిన సమయానికి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లావైద్యా ఆరోగ్య శాఖా అధికారులు డా. వెంకటరమణ, డా. శారదా భాయి, మహిళా శిశు శాఖా అధికారి లీలావతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ట్రైబల్ వెల్ ఫర్ అధికారి,ఇంటర్ విద్యా శాఖా అధికారి, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరస్‌కు వేపనూనెతో చెక్ : జేడీఏ



**ఉరవకొండ, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** కంది పంటలో అక్కడక్కడా వైరస్ తెగుళ్లు ఉందని, వేపనూనె, వేపగింజల కషాయాన్ని పిచికారి చేసి దాన్ని నివారించుకోవచ్చని జేడీఏ ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. మండలంలోని చిన్నముష్టూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కందికి పూత దశలో వచ్చే మరక మచ్చ తెగుళ్ల నివారణకు క్లోరో నెట్రీ, నిట్రోఫ్రోల్ అనే మందు ను 60 మిల్లీలీటర్లను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఏఓ రామకృష్ణుడు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డా. కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నంద్యాల జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తుపదార్థాలు వ్యసనం – పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ నేటి యువతకు సిగరెట్, బీర్ త్రాగడం అనేది ఒక ఫ్యాషన్ అయిపోయిందని, ఈ విధంగా చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడితే తమ ఆరోగ్యం చెడిపోవడమే కాక తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగులుస్తున్నారని తెలిపారు.మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడానికి కూడా యువత వెనుకాడడం లేదని డ్రగ్స్ వినియోగం లేదా సరఫరా చేస్తూ దొరికితే 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు .మీపరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.సుంకన్న మాట్లాడుతూ యువత చదువుకొనే వయసులో దురలవాట్లకు దూరంగా ఉండాలని, అలాగే ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టా గ్రామ్ మొదలగువాటికి దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు హాజరయ్యారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తమ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ బూతులలో మౌలిక వసతుల సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి, వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో శుభాకర్, ఎన్నికల విభాగపు డిప్యూటీ తాసిల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# టమోటా వర్షార్పణం



**తనకల్లు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** మండలంలోని మార్పురివాండ్లపల్లిలో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ భాగంలో ఉన్న వంకలు, వాగులు, కుంటలు, పొంగిపోర్లాయి. దీంతో ఎగువ కుంటవద్ద రైతు రవి ఎకరం పొలంలో సాగుచేసిన టమోటా పంట మొత్తం నీటిలో కొట్టుకు పోయింది. దీంతో రూ.లక్ష నష్టం జరిగినట్లు బాధిత రైతు రవి తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట సాగుచేశానని, పంట బాగా ఉండడంతో జత కట్టెలు కట్టడానికి రూ. 3 ఒప్పందంతో 2,200 కట్టెలు నాట్టించానని తెలిపారు. ఒకేరోజు రాత్రి వర్షం ఎక్కువగా కురవడంతో వంకలు, వాగులు దాటి పొలాల్లోకి నీరుపారిందన్నారు. ఉదయం పొలం వద్దకు వెళ్లి చూస్తే సాగుచేసిన టమోటా మొత్తం నీటిలో కొట్టుకుపోయిందని ఆవేదన చెందా రు. కేవలం అక్కడక్కడ కొన్ని కట్టెలు మిగిలాయన్నారు. పూత దశలో ఉన్న పంట ఆనవాళ్లు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం, అధికారులు పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనావేసి, ఆదుకోవాలని రైతు రవి కోరారు.

# ప్రభుత్వ స్థలాల్లో అనధికార విగ్రహాల ఏర్పాటుపై శాసనమండలిలో చర్చ

**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** రాష్ట్రంలో ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన అనధికారిక విగ్రహాల గురించి బుధవారం శాసనమండలిలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, బి. తిరుమల నాయుడు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అడిగిన ప్రశ్నలకు ఆర్ %డ% బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు.రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ స్థలాలలో మొత్తం 2,524 అనధికారిక విగ్రహాలను ఏర్పాటు చేయడమైందనీ ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నాయని,నాయకుల విగ్రహాల ఏర్పాటులో నియంత్రణను అమలు చేస్తూ,2013 లో జీ ఓ నెంబర్. 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు



ఇచ్చిందనీ పేర్కొన్నారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు లేదా కట్టడాల నిర్మాణానికి ఎటువంటి అనుమతి ఇవ్వరాదనీ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విద్యుదీకరణ, ట్రాఫిక్/టోల్ మౌలిక సదుపాయాలు, మరియు రోడ్ల అభివృద్ధి/ సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ/ సుందరీకరణకు సంబంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదనీ,ప్రభుత్వ స్థలాలలోని అనధికారిక విగ్రహాలను తొలగించడానికి మార్గదర్శకాల ప్రకారం కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందనీ తెలిపారు.కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ డిఎంఎస్ రూ. 7.21 కోట్లు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడమైందనీ పేర్కొన్నారు. 2019 లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని,ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదనీ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లు మార్గదర్శకాల మేరకు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడం జరిగిందనీ తెలిపారు .ప్రభుత్వ స్థలాల్లో అనధికార విగ్రహాలకు సంబంధించి సభ్యుల సూచన మేరకు పరిశీలించి, వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రారంభ ఇబ్బందులు!



**కర్నూలు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నగరంలో ఇటీవల ట్రాఫిక్ రద్దీ భారీగా పెరిగిపోతోంది. దీనికి తోడు పలు దుకాణాల నిర్వాహకుల తీరుతో ఈ సమస్య మరిన్ని సమస్యలను తెచ్చిపెడుతోంది. అసలు ఇరుకైన రోడ్లు, వాటికి తోడు రహదారులను ఆక్రమించుకుని కొందరు తోపుడు బండ్లు, తదితర వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్‌ను పెంచేస్తున్నారు. ఇదే క్రమంలో బుధవారం నగరంలోని అమ్మ హాస్పిటల్ వద్ద వస్త్రాలయ వస్త్ర దుకాణం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఓ సినీ నటిని నిర్వాహకులు పిలిపించారు. అంతవరకు బాగానే ఉంది కానీ... ఇక్కడ కనీస చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దుకాణ నిర్వాహకుల వైఫల్యంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి కావడంతో ముందుగానే ఆర్టీసీ బస్సులను ఇతర వైపు నుంచి మళ్లించాలి. ఆ దిశగా నిర్వాహకులు, పోలీసులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఈ ప్రాంతంలో ఆసుపత్రులు అధికంగా ఉన్నాయి. ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గంటల తరబడి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో కొందరు ఇతర మార్గాల ద్వారా అవస్థలు పడుతూ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నంద్యాల చెక్‌పోస్టు నుంచి నగరానికి, కర్నూలు నుంచి నందికొట్కూరుకు వెళ్లే బస్సులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయాయి. దుకాణ నిర్వాహకులు కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో ఈ సమస్య తలెత్తినట్లు స్పష్టంగా తలెత్తింది. ఇదే క్రమంలో పోలీసులు సైతం ట్రాఫిక్‌ను నియంత్రించలేక చేతులెత్తేయడం పలు విమర్శలకు తావిస్తోంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.వెంకటరమణ



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నంద్యాల జిల్లా, పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మరియు తలముడిపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను బుధవారం ఆకస్మికముగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించాలని ,లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఓ పి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. అదేవిదంగా ఓ పి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఈసి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జె .ఎస్.వై, జెఎస్ఎస్ కె కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. మరియు ఎన్ సిడి ౦- సిడి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడం లో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మరియు ఎయిడ్స్, లెప్రసి కార్యక్రమము పట్ల ప్రజలకు అవగాహన కలిగించవలేనని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లెప్రసి కేసులు తగ్గించవలేనని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది. మరియు స్కూల్ లో వున్నటువంటి విద్యార్థులకు రెగ్యులర్ గా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించవలేనని మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించవలేనని లేనిచో కఠినమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేసారు.

# సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**రాయదుర్గం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** 'ఓట్ల దొంగలు గద్దె దిగాలి' నినాదంతో బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌని ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. పట్టణంలోని రాణి సత్రం, ప్రైవేటు బస్టాండ్, వినాయక కూడలి, తదితర ప్రాంతాల్లో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఈసీపై ఉంది. కానీ ఎన్నికల సంఘం ప్రధాని మోడీ చేతిలో బందీ అయ్యిందన్నారు. దీంతో దేశ ప్రజల ఓటు హక్కు కాపాడటం కోసం పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. సిబిఐ, ఈడి, ఆదాయపు పన్ను విభాగం, రిజర్వ్ బ్యాంకు, స్టాక్ ఎక్స్ఛేంజ్ లాంటి వ్యవస్థలు మోడీ గుప్పెట్లో బిజెపి కోసం పని చేస్తున్నాయన్నారు. ఎన్నికల సంఘం కూడా బిజెపి కోసమే పనిచేస్తుందన్న విషయాన్ని రాహుల్‌గాంధీ కర్నాటకలోని మహాదేవపుర నియోజకవర్గం, మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన అక్రమాలతో ప్రజల ముందు బయటపెట్టారన్నారు. ఎన్నికల సంఘం బిజెపికి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల ఓట్లను తొలగించడంతో పాటు బిజెపికి అనుకూలంగా దొంగ ఓట్లను నమోదు చేసిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిజెపి ఎలక్షన్ ఏజెంట్ గా పని చేస్తుందని, కావున ఓట్ చోరీపై దేశ వ్యాప్త పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకూ కాంగ్రెస్ తలపెట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి, తమతో కలిసి పోరాటం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వడ్డే జయన్న, అశోక్, మనోహర్‌రెడ్డి, బాషా, వసంత్‌గౌడ్, మహబూబ్‌బాషా, రఫీక్, హనుమంతరెడ్డి, శ్రీనివాసులు, తిప్పేస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలాల్లో గంజాయి సాగుపై నిఘా పెట్టాలి




**కర్నూలు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** పొలాల్లో గంజాయి సాగుపై అధికారులు నిఘా పెట్టాలని కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్కోర్డు సమావేశం నిర్వహించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్డాలుతూ ప్రజలు, పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తే వాటి వినియోగం, రవాణాను అరికట్టడం సాధ్యమన్నారు. రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న డిగ్రీ కాలేజీలలో సోమవారంలోపు ఈగల్‌టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది బస్సుల్లో ప్రయాణీకులత పార్సిల్స్‌ను జాగ్రత్తగా గమనించాలని, కొరియర్ సర్వీసుల విషయంలోనూ జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 250 పాఠశాలల్లో ఈగల్ టీమ్‌ల ఏర్పాటు చేశామన్నారు. పెద్దతుంబళం గ్రామంలో గంజాయిని అంతర పంటగా సాగు చేస్తుండగా గుర్తించి 3.5కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మత్తు పదార్థాలను రవాణా చేస్తే ఎన్‌డీపీఎస్-47 చట్టం కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఈడీ మైనారిటీస్ సబీహా పర్వీన్ పాల్గొన్నారు.

**ఇసుక అక్రమంగా తరలిస్తే కేసు**

ఇసుకను అక్రమంగా తరలించేవారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాను అరికట్టడానికి టాస్క్‌ఫోర్స్ కమిటీలు సమర్ధవంతంగా పని చేయాలన్నారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మైనింగ్ అధికారి రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు అభివృద్ధికి వేగంగా అడుగులు



**చిత్తూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** చిత్తూరు నగర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. హైరోడ్డును విస్తరించే క్రమంలో మున్సిపల్ అధికారులు విడతల వారీగా ఆక్రమణల్ని తొలగిస్తున్నారు. తాజాగా గాంధీ రోడ్డు అభివృద్ధి కోసం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బుధవారం ఈ పనుల్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ పరిశీలించారు. చిత్తూరు నగర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. హైరోడ్డును విస్తరించే క్రమంలో మున్సిపల్ అధికారులు విడతల వారీగా ఆక్రమణల్ని తొలగిస్తున్నారు. తాజాగా గాంధీ రోడ్డు అభివృద్ధి కోసం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బుధవారం ఈ పనుల్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ పరిశీలించారు. ఈ రోడ్డులోని విద్యుత్తు స్తంభాలను, ఆక్రమణలను కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏసీపీ నాగేంద్ర తొలగింపజేశారు. ఈ రోడ్డులోని విద్యుత్తు స్తంభాలను, ఆక్రమణలను కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏసీపీ నాగేంద్ర తొలగింపజేశారు. ఇటీవల కట్టమంచి బైపాస్ పనులకు ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్ శంకుస్థాపన చేయగా, 3 నెలల్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి చిత్తూరుతో పాటు కుప్పంలోనూ కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ఎరువులను పారదర్శకంగా సరఫరా చేయండి

**- ఈ నెలాఖరులోపు ఖరీఫ్ పంటల నమోదు పూర్తి చేయండి**

**- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నంద్యాల జిల్లాలో ప్యాక్స్ ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు నేరుగా సరఫరా చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చిన ప్యాక్స్‌లకే అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీఓలు, తహసిల్దారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల సరఫరా, ఈ-పంట రికార్డింగ్, రైతుల రిజిస్ట్రేషన్, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ, ప్రాజెక్టులకు భూముల కేటాయింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యూరియా ఎరువుల పంపిణీ సక్రమంగా జరగకపోవడంపై పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తగిన శిక్షణ ఇచ్చి రైతులకు సరైన రీతిలో ఎరువులు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 8 లక్షల 83 వేల ల్యాండ్ పార్సల్స్‌లో 2,90,000 పార్సల్స్ (33%) మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 5 లక్షల 41 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఇప్పటివరకు 3 లక్షల 86 వేల ఎకరాలు (71%) మాత్రమే నమోదు చేసారన్నారు. ఈనెలాఖరులోపు ఖరీఫ్ పంటల బుకింగ్ పూర్తిచేయాలని అన్ని మండలాల వ్యవసాయ సిబ్బందికి కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఇప్పటికే నమోదు చేసిన పంటల రికార్డులను వెంటనే వ్యవసాయ అధికారులు పరిశీలించి ధృవీకరించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు.



ఈ పంట సూపర్ చెక్ రికార్డులను కూడా అధికారులు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా చాగలమర్రి, బనగానపల్లి, రుద్రవరం, గడివేముల మండలాల్లో అధిక మొత్తం పెండింగ్‌లో ఉన్న నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ విషయంలో ఇంకా 4,500 మంది రైతులు నమోదు కావాల్సి ఉందని, ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై డోన్, నందికొట్కూరు, ఆత్మకూరు డివిజన్లలో వర్క్‌షాప్‌లు పూర్తయ్యాయని, మిగిలిన డివిజన్లలో కూడా తక్షణమే పూర్తి చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 30 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరులో ఇప్పటివరకు 15,593 మందికి పంపిణీ పూర్తయిందని, మిగిలిన కార్డులను కూడా తక్షణమే రైతులకందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రోడ్ల నిర్మాణాలకు రూ. 150 కోట్లు ఇవ్వండి : సునీత

**రాప్తాడు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం అసెంబ్లీ సమావేశాలోల విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు పరిష్కరించినా ఇంకా కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీ దగ్గర నుంచి కనగానపల్లి మీదుగా శిగర చెట్టు వరకూ, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు కార్యాలయం దగ్గర నుంచి చిగిచెర్ల వరకూ ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు. యాలేరు, తగరకుంట గ్రామాల మధ్యలో రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామని, నిధులు లేక ఇంకా సుమారు 15 కిలోమీటర్ల రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు.




# ఆఖరి కోసం పాట్లు



**ఆదోని , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఆ గ్రామంలో శ్మశాన ఆఖరి(అంత్యక్రియలు) కార్యక్రమం చేపట్టడానికి కూడా పాట్లు తప్పడం లేదు. ఆదోని మండలం గణ్ణేకల్లులో శ్మశాన వాటికకు దారిలేదు. ఆ గ్రామంలో మరణించిన వారిని శ్మశాన వాటికకు తీసుకెళ్లాలంటే ప్రాణాలు తెగించి పాడి మోసుకొని రైలు పట్టాలను దాటాల్సిందే. ఈ క్రమంలో పలువురు ప్రాణాలు కూడా కోల్పో యారు. ఇటు ప్రజా ప్రతినిధులు, అటు అధికారులు కానీ ఈ సమస్యను పట్టించుకోవడం లేదు. బుధవారం గ్రామానికి చెందిన మేస్త్రీ పెద్ద లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. అంత్యక్రియల కోసం శ్మశాన వాటికకు తీసుకెళ్లడా నికి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడ్డారు. మార్గమధ్యలో రైలు పట్టాలు దాటేందుకు ఇబ్బందులు పడ్డారు.

# కక్షలతో జీవితాలునాశనం : ఎఎస్పీ



**పెద్దవడుగూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** కక్షలు, కార్పణ్యాలతో జీవితాలను నాశనం చేయొద్దని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. పెద్దవడగూరు మండలం క్రిష్టిపాడులో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. ప్రతి సమస్యకూ గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో ఉంటారన్నారు. సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దవడగూరు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కక్షలు, కార్పణ్యాలతో జీవితాలను నాశనం చేయొద్దని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. పెద్దవడగూరు మండలం క్రిష్టిపాడులో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

# కుటుంబానికి వెన్నెముక మహిళ : కలెక్టర్



**కొత్తచెరువు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** మహిళ కుటుంబానికి వెన్నె ముక లాంటిదని కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మహిళలు ఆరో గ్యం గా ఉంటేనే ఆ కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. మం డల కేంద్రంలోని సీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన కార్య క్రమాన్ని బుధవారం డీఎంహెచఓ ఫైరోజ్‌బేగం, డీసీహెచఎస్ మధుసూ దన ఆధ్వర్యంలో డాక్టర్ అశ్వత్థకుమార్ నిర్వ హించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు. జిల్లా వ్యాప్తంగా నెలలో రెండు లేక మూడు వైద్యశిబిరాలను నిర్వహించాలని డీఎంహెచఓకు, వైద్యులకు సూ చించారు. ఈ వైద్యశిబిరాలకు వచ్చే రోగులకు ముందస్తుగానే పరీక్షలు నిర్వహించి ఆ జబ్బులపై వారికి అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. మహిళలు ఆరోగ్యం ఉండాలన్న సదుద్దేశ్యంతో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియానకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అనం తరం శిబిరానికి వచ్చిన వృద్ధులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవల గురించి వివరాలను అడిగితెలుసుకున్నారు. రక్తదాన శిబిరాన్ని పరిశీలించి, యువత పెద్దసంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లల జాయ్‌వెస్లీ, భార్గవ్, వరలక్ష్మి, హారిక, జయశ్రీ, ఎంపీడీఓ నటరాజ్, మాజీ ఎంపీపీ వాణి, టీడీపీ పట్టణ కన్వీనర్ వలిపి శీన తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి కృషి



**కర్నూలు , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ట్రిపుల్ ఐటీడీఎం అభివృద్ధికి కృషి చేస్తాననీ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హామీ ఇచ్చారు. బు?ధవారం జగన్నాథగట్టులోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. క్యాంపస్‌లోని డ్రోన్లను పరిశీలించారు. ఈ క్యాంపస్ సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రితో పాటు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఓర్వకల్లు వద్ద ఏర్పాటయ్యే డ్రోన్ల తయారీ పరిశ్రమను ట్రిపుల్‌ఐటీ కళాశాలలోని డ్రోన్ల ప్రవేశాలకు అనుసంధానం చేసేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాననీ ఎంపి తెలిపారు.

# ప్రధాని మోదీ గొప్ప దేశ సేవకుడు: బీజేపీ



**ఎమ్మిగనూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ప్రధాని మోదీ గొప్ప దేశసేవకుడు అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బువారం ర్పాటు చేసిన సేవా పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు గురురాజ దేశాయ్, కౌన్సిలర్ దయాసాగర్, నాయకులు లలిత్ జైన్, ఈరన్న, నారాయణ, వెంకటాద్రి, రాజశేఖర్, శివ, బడేసాబ్, వెంకటేశ్, శివదాసు, బజారి, రమేష్, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్‌లు పాల్గొన్నారు.

# అటవీ శాఖలో అవినీతి..!



**ఆత్మకూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** ఏపీలోనే సంచలనంగా మారిన అటవీశాఖ రిటైర్డు ఉద్యోగి చాంద్‌బాషా చేసిన అక్రమాలను పరిశీలిస్తే ఆశాఖలో అవినీతి హెచ్చుమీరినట్లు తెలుస్తోంది. ఈ అవకతవకల్లో కింది స్థాయి ఎఫ్‌బీఓల నుంచి ఐఎఫ్‌ఎస్ అధికారుల వరకు అడుగడుగున వారి పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా పరిగణించిన అటవీశాఖ ఉన్నతాధికారులు ఈ ఏడాది మే 19న ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారు. వీరు చేపట్టిన విచారణలో రూ.7.5కోట్ల వరకు అక్రమాలు వెలుగుచూసినట్లు తెలిసింది. అయితే వాటికి సంబంధించి పూర్తిస్థాయిలో ఆధారాలు లభించకుండా చాంద్‌బాషా ఎక్కడికక్కడ తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. దీంతో విచారణ బృందం అధికారులు సైతం తలలు పట్టుకుని తాము పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయలేమంటూ చేతులెత్తేసినట్లు సమాచారం. ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా పని చేసి గత ఏడాది జూలై నెలలో పదవీవిరమణ పొందిన చాంద్‌బాషా చేసిన అక్రమాల్లో ప్రధానంగా చెక్‌పోస్టుల నుంచి వచ్చిన సొమ్మును ఆంధ్రప్రదేశ్ టైగర్ కన్జర్వేషన్ ఫండ్ (ఏపీటీసీఎఫ్), ఫారెస్టు డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎఫ్‌డీఏ) తదితర సంస్థలకు చెక్కులను ఆర్టీజీఎస్ ద్వారా బదిలీ చేసినప్పుడు మాత్రమే చేతివాటం ప్రదర్శించి ఆ చెక్కులను దారిమళ్లించినట్లు తొలుత అధికారులు గుర్తించారు. ఈ లెక్కన జూన్ 21వ తేదీ వరకు జరిగిన విచారణలో రూ.4.37కోట్ల వరకు నిధులు స్వాహా చేసినట్లు నిర్ధారించారు. ఆ తర్వాత కూడా చేపట్టిన విచారణలో చాంద్‌బాషా అటవీశాఖలోని వివిధ పథకాలకు సంబంధించి నిధుల విషయంలో కూడా గోల్‌మాల్ జరిగి మరో రూ.3కోట్లకు పైగా అక్రమాలు వెలుగుచూసినట్లు తెలిసింది. కింది స్థాయి అటవీ సిబ్బంది మొదలుకుని కొందరు రేంజర్లను కూడా భాగస్వాముల్ని చేసి నిధులను దారిమళ్లించినట్లు సమాచారం. అటవీ శాఖ పరిపాలనలో పలు పథకాలను అమలు చేస్తుంటారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కాంపన్సేటరీ ఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (ఏపీసీఏఎంపీఏ) పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తారు. అటవీ భూమి, పర్యావరణ వ్యవస్థ సేవలు నష్టపోయినట్లయితే పరిహారం ద్వారా అటవీకరణను పెంచడం, సహజ పునరుత్పత్తి సహాయంతో అడవుల నాణ్యతను మెరుగుపర్చడం, జీవ వైవిధ్యాన్ని సుసంపన్నం చేయడం, వన్యప్రాణుల అవాసాలను మెరుగుపర్చడం, అటవీ అగ్ని నియంత్రణ, అటవీ రక్షణ, నేల, నీటి సంరక్షణ కోసం ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేస్తారు. ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే 48 వీఎస్‌ఎస్ కమిటీలను ఏర్పాటు చేసి వీటి ద్వారానే అడవుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు, నీటికుంటలు, పూడిక తీత పనులు, మొక్కలు నాటడం, అడవుల్లో విత్తనాలు చల్లించడం తదితర పనులను చేపడతారు. అయితే ఈ పథకాలకు సంబంధించి కేటాయించిన నిధుల వినియోగంలో కూడా చాంద్‌బాషా గోల్‌మాల్ చేసినట్లు తెలిసింది. అటవీ శాఖ పరిపాలనలో పలు పథకాలను అమలు చేస్తుంటారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కాంపన్సేటరీ ఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (ఏపీసీఏఎంపీఏ) పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తారు. అటవీ భూమి, పర్యావరణ వ్యవస్థ సేవలు నష్టపోయినట్లయితే పరిహారం ద్వారా అటవీకరణను పెంచడం, సహజ పునరుత్పత్తి సహాయంతో అడవుల నాణ్యతను మెరుగుపర్చడం, జీవ వైవిధ్యాన్ని సుసంపన్నం చేయడం, వన్యప్రాణుల అవాసాలను మెరుగుపర్చడం, అటవీ అగ్ని నియంత్రణ, అటవీ రక్షణ, నేల, నీటి సంరక్షణ కోసం ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేస్తారు. ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే 48 వీఎసఎస్ కమిటీలను ఏర్పాటు చేసి వీటి ద్వారానే అడవుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు, నీటికుంటలు, పూడిక తీత పనులు, మొక్కలు నాటడం, అడవుల్లో విత్తనాలు చల్లించడం తదితర పనులను చేపడతారు. అయితే ఈ పథకాలకు సంబంధించి కేటాయించిన నిధుల వినియోగంలో కూడా చాంద్‌బాషా గోల్‌మాల్ చేసినట్లు తెలిసింది.

# ప్రొటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిందా,,?

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** నాలుగేళ్లకు పైగా మేయర్‌గా కొనసాగుతున్న మహమ్మద్ వసీంకు ప్రొటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిం దా అంటూ పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ప్రశ్నించారు. నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో బుధవారం బొమ్మినేని శివ, పిఎల్ఎన్.మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న మీడియా సమావేశం నిర్వహించి ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌పై మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తుంటే సంతోషించాల్సింది పోయి.. విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో మేయర్ ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు. ఏ పని ప్రారంభించాలన్నా.. అనంత వెంకట్రామిరెడ్డి మాత్రమే కనిపించేవారన్నారు. మీరు ఎమ్మెల్యే ఇంటికెళ్లి సంతకాలు చేసేందుకే పరిమితమయ్యార న్నారు. ప్రొటోకాల్ గురించి మాట్లాడుతున్న మీకు ప్రొటోకాల్ ఇచ్చిందే ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. దగ్గుపాటి మీలాగా దొడ్డి దారిలో పదవిలోకి రాలేదని.. నాలుగేళ్లకు పైగా మేయర్‌గా కొనసాగుతున్న మహమ్మద్ వసీంకు ప్రొటోకాల్ ఇప్పుడే గుర్తొచ్చిం దా అంటూ పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ప్రశ్నించారు. నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో బుధవారం బొమ్మినేని శివ, పిఎల్ఎన్.మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, ఎన్నికలకు 40 రోజుల ముందు వచ్చి 23 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి.. ఎమ్మెల్యే అయ్యారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నిధులు తెస్తే.. మీరు ప్రారంభోత్సవాలు చేసుకుని మీ గొప్పలుగా చెప్పుకున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపాల్టీలో పెత్తనం చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

## ఉదయం 6గంటలకే యూరియా కోసం ఎదురుచూపులు

**కొత్తకోట , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలానికి సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం యూరియా కొరత లేదని చెబుతున్నప్పటికీ యూరియా కొరతతో మొక్కజొన్న, వరి నాటిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్వయంగా రైతులు చెబుతున్నారు. చాలీచాలని యూరియా వస్తుండడంతో కనీసం రైతులకు తెలిసే లోపల అయిపోతుండడం, ఎటువంటి సమాచారం మండల అధికారులు రైతులకు తెలపకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కందులు వచ్చిన విషయం కూడా తెలియదని పలువురు రైతులు తెలిపారు. యూరియా విషయంలో ప్రభుత్వం విఫలమైందని, ఉన్నతాధికారుల సైతం కొరత లేదని తెలపడం ఆశ్చర్యంగా ఉందని పలువురు రైతులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలానికి సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 25 :** జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్‌లో ఆత్మకూరు, కూడేరు, గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన కొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు.



